పేదల పెన్నిధి వైఎస్సార్

- ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు
- దివంగత మహానేతకు ఘన నివాళి



నీళ్ల కుండీలు వద్ద వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న నాయకులు



కల్లివానిపాలెంలో వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న నాయకులు



వేములవలసలో వృద్ధులకు చీరలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు

ఆనందపురం : పేదల సంక్షేమమే లక్ష్యంగా పరిపాలన సాగించిన దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి చిరస్మరణీయుడని ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు అన్నారు. వేములవలస జంక్షన్‌లోని వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి శనివారం పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మజ్జి శారద ప్రియాంక సమకూర్చిన వంద చీరలను పేదలకు పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ వైఎస్సార్ అమలు చేసిన ఉచిత విద్యుత్ వల్ల రైతులకు ఎంతో మేలు జరిగిందన్నారు. ఫీజురీయింబర్స్‌మెంట్‌తో పేద విద్యార్థులు డాక్టర్లు, ఇంజినీర్లు అయ్యారని గుర్తు చేశారు. జెడ్పీటీసీ సభ్యుడు కోరాడ వెంకటరావు, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు బంక సత్యం, వైస్ ఎంపీపీ పాండ్రంకి శ్రీను, నాయకులు మజ్జి వెంకటరావు, బంటుబిల్లి మణిశంకర నాయుడు, కోరాడ అప్పలస్వామి నాయుడు, పిన్నింటి వెంకట రమణ, పాండ్రంకి అప్పారావు, కోన శ్రీను, మరుపిళ్ల చిన్నయ్య పాత్రుడు, లెంక రాంబాబు, పినిశెట్టి సింహాచలం నాయుడు పాల్గొన్నారు.

◆ శొంఠ్యాం పంచాయతీ, నీళ్ల కుండీలు జంక్షన్‌లోని వైఎస్సార్ విగ్రహనికి వైస్ ఎంపీపీ పాండ్రంకి శ్రీను, లెంక రాంబాబు, కోరాడ వెంకట రమణారావు, పల్లా దుర్గ, బలిరెడ్డి మహేష్..., వెల్లంకిలో వైఎస్సార్ విగ్రహానికి సర్పంచ్ ఉప్పాడ లక్ష్మణరావు, పడాల రాము, పిన్నింటి వెంకట రమణ, చెన్నా సత్యం, కె.చంద్రమౌళి, కొర్రాయి సూరిబాబు..., గంభీరం పంచాయతీ, కల్లివానిపాలెంలో వైఎస్సార్ విగ్రహానికి ఉప్పాడ సూరిబాబు, బోయి వెంకటరమణ, ఉప్పాడ రామిరెడ్డి, రమణ నివాళులర్పించారు.

కొమ్మాది: దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా జీవీఎంసీ 4వ వార్డు మంగమారిపేట సామాజిక భవనం వద్ద కార్పొరేటర్ దౌలపల్లి కొండబాబు వంద మంది వృద్ధులకు చీరలు, పండ్లు అందజేశారు. వైఎస్సార్ చిత్రపటానికి నివాళులర్పించారు. జీవీఎంసీ 8వ వార్డు సాగర్ నగర్ కూడలి వద్ద వైఎస్సార్ విగ్రహానికి కార్పొరేటర్ లొడగల అప్పారావు, వైఎస్సార్ సీపీ వార్డు అధ్యక్షుడు గుడ్ల పోలిరెడ్డి, ఇతర నాయకులు నివాళులర్పించారు.

పద్మనాభం: అనంతవరం, మద్ది, పద్మనాభం జంక్షన్‌లో వైఎస్సార్ విగ్రహాలకు వైఎస్సార్ సీపీ నాయకులు నివాళులర్పించారు. పద్మనాభం జంక్షన్‌లో ఎంపీపీ కంటుబోతు రాంబాబు, పార్టీ మండల అధ్యక్షుడు కోరాడ లక్ష్మణరావు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈర్ల ఈశ్వరరావు, అముజూరి అప్పారావు, తాలాడ పద్మనాభం, చందక శ్రీను, సీర సూరప్పుడు, బొలె అప్పలనాయుడు, గాడు లప్పల రాజు, బుగత సత్యనారాయణ, రామసింగు ముత్యాలనాయుడు, పల్లి మహేష్, పిన్నింటి సూర్యనారాయణ పాల్గొన్నారు.

భీమునిపట్నం: భీమిలి పాత బస్టాండ్ సమీపంలోని వైఎస్సార్ విగ్రహానికి ఎమ్మెల్యే శ్రీనివాసరావు నివాళులర్పించారు. అనంతరం క్యాంపు కార్యాలయంలో మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైఎస్సార్ ఆశయాలకు అనుగుణంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పనిచేస్తున్నారని కొనియాడారు. వైఎస్సార్‌సీపీ 3వ వార్డు అధ్యక్షుడు అల్లిపిల్లి నర్సింగరావు, గుండాసి మధునాయుడు, వాసుపల్లి కొండబాబు, కదిరి ఎల్లాజీ, కోండ్రు రామసూరప్పడు, పిన్నింటి ఎర్రయ్యరెడ్డి, వాసుపల్లి ఎల్లాజీరావు, కొంకుపూడి ఎర్రిబాబు, ఆర్.ప్రభాకర్‌నాయుడు, సీహెచ్.గౌరినాయుడు పాల్గొన్నారు.

వైఎస్సార్ స్ఫూర్తితో సేవా కార్యక్రమాలు

తగరపువలస: మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతి సందర్భంగా భీమిలి అర్బన్, రూరల్ పరిధిలో వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు శనివారం సేవా కార్యక్రమాలు చేపట్టారు. జీవీఎంసీ ఒకటో వార్డు కార్పొరేటర్ అక్కరమాని పద్మ అంబేడ్కర్ కూడలిలో వెయ్యి మందికి అన్నదానం ఏర్పాటు చేశారు. అక్కరమాని రామునాయుడు, జగుపల్లి ప్రసాద్, తమ్మిన రామలక్ష్మణ, ఉప్పాడ నాగేశ్వరరావు, జీవీ రమణ, తమ్మిన నరసింగరావు, సిమ్మల ప్రసన్న, తమ్మిన కూర్మారావు పాల్గొన్నారు. రెండో వార్డు ఇన్‌చార్జి శిల్లా సరళరాణి ఆధ్వర్యంలో గ్రంథాలయ వీధిలో రక్తదాన శిబిరం నిర్వహించారు. శిల్లా కరుణాకరరెడ్డి, జీరు వెంకటరెడ్డి, చిల్ల సూర్యనారాయణరెడ్డి, వంశీరెడ్డి, చేట్ల ఎల్లయ్యరెడ్డి, చేట్ల శ్రీనివాసరెడ్డి, జగన్నాథ ఎల్లాజీ పాల్గొన్నారు. ఆర్‌ఆర్‌ఆర్ సెంటర్ వద్ద వైఎస్సార్ సీపీ విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షుడు నమ్మి లక్ష్మణరావు, బీసీ సెల్ అధ్యక్షుడు పీతల వెంకట అప్పారావు వంద మందికి చీరలు పంపిణీ చేశారు. జీరు సుజాత, చిల్ల ప్రమీల పాల్గొన్నారు. పై కార్యక్రమాల్లో ఎమ్మెల్యే శ్రీనివాసరావు పాల్గొని ప్రారంభించారు.

◆ రామయోగి అగ్రహారం సద్గురు సేవాశ్రమంలో రెండో వార్డు అధ్యక్షుడు చిల్ల భాస్కరరెడ్డి ఆధ్వర్యంలో వంద మంది వృద్ధులకు చీరలు, మూడు పూటలా భోజనాలు ఏర్పాటు చేశారు. బింగి హరికిరణ్‌రెడ్డి, చిప్పాడ వెంకటేష్, అక్కరమాని లోవరాజు, నీలాపు సన్యాసమ్మ పాల్గొన్నారు. చిల్లపేటలో సరగడ శివాంజనేయరెడ్డి, తెడ్లాపు అప్పలరాజు, నీలాపు సురేష్‌రెడ్డి, మునకాల ఆదినారాయణ, జీరు వేణుగోపాల్‌రెడ్డి సేవా కార్యక్రమాలు నిర్వహించారు. సంగివలసలో బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి అక్కరమాని మంగరాజు వంద మంది మహిళలకు చీరలు పంపిణీ చేశారు. జీరుపేటలో జీరు వెంకటరెడ్డి, చిల్ల బాబయ్యరెడ్డి, చిల్ల గణేష్‌రెడ్డి, బంగ్లామెట్టపై వెంపాడ రమణ, కుమిలి సూర్యనారాయణ, సోమి అప్పలరాజు పాల్గొన్నారు.



పద్మనాభం జంక్షన్‌లో వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎంపీపీ రాంబాబు

◆ తాళ్లవలస పీహెచ్‌సీలో ఏఎంసీ చైర్మన్ ఎలమంచిలి సూర్యనారాయణ వంద మంది రోగులకు రొట్టెలు, పండ్లు పంపిణీ చేశారు. జెడ్పీటీసీ సభ్యుడు గాడు వెంకటప్పుడు, వైస్ ఎంపీపీ బోని బంగారునాయుడు, గాడు శ్రీను, బోని సన్నిబాబు పాల్గొన్నారు. టి.నగరపాలెంలో పొట్నూరు చంద్రశేఖర్, పల్లా సన్యాసిరావు, రాజగిరి రామచంద్రరావు పాల్గొన్నారు. చిప్పాడలో సర్పంచ్ వెంపాడ రమావతి, సూరిబాబు, సరగడ రాంబాబు ఆధ్వర్యంలో, తాటితూరులో సర్పంచ్ శిరిగుడి సంతోషి, ఈశ్వరరావు, రవ్వ ఈశ్వరరావు, కొయ్య రమేష్, చిల్ల కృష్ణారెడ్డి, శింగనబందలో సర్పంచ్ గాడు వెంకటనారాయణ, కేపీ సత్యనారాయణ, తుపాకుల పైడిరాజు, రేఖవానిపాలెంలో సర్పంచ్ సమ్మిడి శ్రీనివాసరావు, మల్లేటి హరి, పీతల గంగశ్రీను సేవా కార్యక్రమాలు నిర్వహించారు.

మధురవాడ: మహానేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో అభివృద్ధిపై చెరగని ముద్ర వేశారని ఎమ్మెల్యే శ్రీనివాసరావు అన్నారు. పీఎం పాలెం క్రికెట్ స్టేడియం సమీపంలో గల వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా 300 మంది పేదలకు దుప్పట్లు, చీరలు పంపిణీ చేశారు. కార్పొరేటర్ లొడగల అప్పారావు, గాదె రోసిరెడ్డి, బొట్ట అప్పలరాజు, పోతిన హనుమంతురావు, గుడ్ల పోలిరెడ్డి, పోతిన శ్రీనివాసరావు, నగరాలు కార్పొరేషన్ చైర్ పర్సన్ పిల్లా సుజాత, ఎం.రాజేశ్వరి, వంకాయల మారుతీ ప్రసాద్ పాల్గొన్నారు

◆ జీవీఎంసీ 7వ వార్డు మధురవాడ పీహెచ్‌సీ వద్ద వైఎస్సార్ విగ్రహానికి వార్డు అధ్యక్షుడు పోతిన శ్రీనివాసరావు, నాయకులు నివాళులర్పించారు. పసుపులేటి గోపి ఆధ్వర్యంలో 100 మందికి చీరలు పంపిణీ చేశారు. బంగారు ప్రకాష్, బెల్లా పాపారావు పాల్గొన్నారు

◆ వాంబే కాలనీలో 200 మంది మహిళలకు చీరలు, పండ్లు డాక్టర్ కాంతారావు ఆధ్వర్యంలో పోతిన శ్రీనివాసరావు పంపిణీ చేశారు. సచివాలయ ఇన్‌చార్జి కుడితి రామారావు, రామిరెడ్డి, పోలారావు, ఎల్లాజీ, వరలక్ష్మి, పిల్ల సూరిబాబు, అప్పన్న పాల్గొన్నారు. చంద్రంపాలెం బాపూజీ కళామందిర్ వద్ద వైఎస్సార్‌కు నివాళులర్పించారు.



చీరలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు, నమ్మి లక్ష్మణరావు



అంబేడ్కర్ కూడలిలో అన్నదానం ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే శ్రీనివాసరావు



వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న కార్పొరేటర్ లొడగల అప్పారావు, నాయకులు



వృద్ధులకు చీరలు పంపిణీ చేస్తున్న కార్పొరేటర్ కొండబాబు, తదితరులు



భీమిలిలో చీరలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే శ్రీనివాసరావు, నాయకులు



తాళ్లవలస పీహెచ్‌సీ వద్ద వైఎస్సార్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు



వైఎస్సార్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు



సద్గురు సేవాశ్రమంలో చీరలు పంపిణీ చేస్తున్న భాస్కరరెడ్డి తదితరులు



గ్రంథాలయవీధిలో రక్తదాన శిబిరంలో సరళారాణి, ఎమ్మెల్యే శ్రీనివాసరావు

క్లుప్తంగా

శ్రావ్యంగా గీతాశ్లోక పఠనం



గీతాశ్లోక పఠనంలో చిన్నారులు

ఆనందపురం : మండలంలోని గంభీరం వద్ద గల హరేకృష్ణ వైకుంఠం నిర్మాణ ప్రదేశంలో శనివారం సాంస్కృతిక కార్నివాల్‌లో భాగంగా నిర్వహించిన గీతాశ్లోక పఠనం శ్రావ్యంగా సాగింది. 5 నుంచి ఏడు తరగతుల విద్యార్థులకు ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం వరకు నిర్వహించిన కార్యక్రమంలో 8 పాఠశాలల నుంచి 59 మంది పాల్గొన్నారు. పిన్నం రత్నాజీరావు న్యాయ నిర్ణేతగా వ్యవహరించారు. విజేతలకు త్వరలో బహుమతులు అందజేస్తామని నిర్వాహకులు తెలిపారు.

నిత్యావసర సరకుల పంపిణీ



సరకులు పంపిణీ చేస్తున్న కార్పొరేటర్ కొండబాబు, తదితరులు

కొమ్మాది: జీవీఎంసీ 4వ వార్డు జేవీ అగ్రహారం బోరపేట గ్రామంలో బోర సన్యాసిరావుకు చెందిన పూరిల్లు అగ్ని ప్రమాదంలో శుక్రవారం అర్ధరాత్రి ఆహుతైంది. ఈ క్రమంలో వారికి చేయూతగా నిత్యావసర సరకులను కార్పొరేటర్ దౌలపల్లి కొండబాబు అందజేశారు. బోర రామకృష్ణ, మేరుగు చిన్నారావు తదితరులు పాల్గొన్నారు.

నూకాలమ్మ ఆలయ ఈవోగా మురళీమోహన్



భీమునిపట్నం: భీమిలిలోని నూకాలమ్మ గ్రూప్ దేవాలయాల కొత్త కార్యనిర్వాహక అధికారి (ఈవో)గా బొంగరాల మురళీ మోహన్ శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఆయన ఇక్కడి గ్రామదేవత నూకాలమ్మ ఆలయంతో పాటు, లక్ష్మీ నర్సింహస్వామి, మెయిన్‌రోడ్డులోని శివాలయంతోపాటు ఆ ప్రాంగణంలోని ఆలయాలు, తాటితూరు గ్రామంలోని ఉత్తర రామలింగేశ్వరస్వామి ఆలయానికి ఈవోగా బాధ్యతలు నిర్వర్తించనున్నారు. వీటితోపాటు గ్రంథం రామస్వామి సత్రం, రిప్పన్ పూర్‌హౌస్ సత్రం బాధ్యతలు కూడా నిర్వర్తిస్తారు.

వినాయక చవితికి ఉత్సవ రాట



భీమిలి రోడ్డులో ఉత్సవరాట కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు

తగరపువలస: జీవీఎంసీ భీమిలి జోన్ రెండో వార్డు సంతపేట రాయల్ రెడ్డీస్ యూత్ ఆధ్వర్యంలో వినాయక చవితి ఉత్సవాలకు శనివారం రాట వేశారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు శిల్లా కరుణాకరరెడ్డి, వంశీరెడ్డి, మాజీ కౌన్సిలర్లు చేట్ల ఎల్లయ్యరెడ్డి, పిట్ట వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

ర్యాష్ డ్రైవింగ్‌తో వివాదం

తగరపువలస: భీమిలి రోడ్డులోని విశాఖపట్నం కో ఆపరేటివ్ సహకార బ్యాంకు బ్రాంచి కూడలిలో శనివారం సాయంత్రం ర్యాష్ డ్రైవింగ్ ఇరువర్గాల మధ్య వివాదానికి దారి తీసింది. బంగ్లామెట్టకు చెందిన యువకుడు ద్విచక్ర వాహనంపై వెళ్తూ భీమిలికి చెందిన ఒక యువకుడిని ఢీకొట్టాడు. దీంతో ఈ ప్రమాదంలో గాయపడిన యువకుడు భీమిలి నుంచి తన స్నేహితులను పిలిపించగా... వచ్చిన వారు బంగ్లామెట్ట యువకునిపై దాడికి పాల్పడ్డారు. వెంటనే బంగ్లామెట్ట యువకులు కూడా అక్కడకు చేరుకోగా ఇరువర్గాల మధ్య వివాదం చెలరేగి ఎక్కువ సంఖ్యలో జనం పోగయ్యారు. స్థానికులు ఇరువర్గాలకు నచ్చజెప్పే ప్రయత్నం చేసినా వెనక్కు తగ్గలేదు. ఈ సందర్భంగా తగరపువలస – భీమిలి రోడ్డులో ట్రాఫిక్‌కు అంతరాయం కలిగింది. చివరకు ఇరువర్గాలను భీమిలి పోలీసులు స్టేషన్‌కు తరలించారు.

రిటైర్డు ఉపాధ్యాయురాలికి ఘన సన్మానం



మల్లేశ్వరి దంపతులను సన్మానిస్తున్న ఎంపీపీ రాంబాబు, తదితరులు

పద్మనాభం: మండలంలోని ఆర్.వి.పురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయురాలిగా పని చేసి స్వచ్ఛంద పదవీ విరమణ పొందిన ఉసిరికళ మల్లేశ్వరి దంపతులను పాఠశాలలో శనివారం ఘనంగా సన్మానించారు. పాఠశాల తరపున ఎంపీపీ కంటుబోతు రాంబాబు వీరిని సత్కరించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం విజినిగిరి శంకరరావు, ఎంపీటీసీ సభ్యుడు సీర సూరప్పడు, వైఎస్సార్ సీపీ నాయకులు బోని సన్యాసినాయుడు, కర్రి శ్రీను పాల్గొన్నారు.

బోరు మరమ్మతులకు వినతి



వినతిపత్రం ఇస్తున్న నాయకులు

పద్మనాభం: పద్మనాభం పంచాయతీ ఇసకలపాలెంలో బోరు బావికి మరమ్మతులు చేపట్టాలని బీజేపీ మండల శాఖ అధ్యక్షుడు ఆర్.శ్రీనివాసరావు, యువమోర్చా అధ్యక్షుడు హెచ్.మహేష్ మండల పరిషత్ సూపరింటెండెంట్ పి.రాధకు శనివారం వినతి పత్రం ఇచ్చారు. ఐదు నెలలగా బోరు పని చేయలేదని తెలిపారు. శుద్ధి చేసిన నీటిని కుళాయిల ద్వారా ఉదయం ఆరు గంటల నుంచి 8 వరకు సరఫరా చేయాలని కోరారు. వీరితోపాటు ఎం.అప్పలరమణ, పి.కృష్ణారావు తదితరులు ఉన్నారు.

వాకర్స్ ఇంటర్నేషనల్ కన్వెన్షన్ పోస్టర్ ఆవిష్కరణ



పోస్టర్ ఆవిష్కరిస్తున్న మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు తదితరులు

ఎంవీపీ కాలనీ: డిసెంబర్‌లో నిర్వహించనున్న వాకర్స్ ఇంటర్నేషనల్ కన్వెన్షన్‌కు సంబంధించిన పోస్టర్‌ను మాజీ ఉప రాష్ట్రపతి ఎం.వెంకయ్యనాయుడు నగరంలోని ఓ ప్రభుత్వ అతిథి గృహంలో శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వాకర్స్ ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ డాక్టర్ సుంకరి రవీంద్ర మాట్లాడుతూ డిసెంబర్ 23, 24న ఈ కన్వెన్షన్ జరగనున్నట్లు తెలిపారు. వివిధ ప్రాంతాలకు చెందిన వాకర్స్ ఇంటర్నేషనల్ ప్రతినిధులు పాల్గొంటారని తెలిపారు. ఎంవీపీ కాలనీలోని ఐఏఎం వేదికగా సమావేశాలు జరుగుతాయన్నారు. కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు ఉప్పలపాటి శుభ, ద్వారకానాథ్, రాంజీ, రఘు, మధుసూదన్ కృష్ణంరాజు, త్రినాథరావు తదితరులు పాల్గొన్నారు.

ధరలు తగ్గించాలని ఆందోళన

తగరపువలస: పెరిగిన ధరలు తగ్గించాలని కోరుతూ భీమిలి డివిజన్ సీపీఎం నాయకులు బొగ్గురోడ్డు సచివాలయం ముందు శనివారం ఆందోళన చేశారు. ఈ సందర్భంగా ఆర్‌ఎస్ఎన్ మూర్తి మాట్లాడుతూ వంట గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలను తగ్గించాలని కోరారు. జీఎస్టీ భారంతో మధ్య తరగతి ప్రజల జీవనం ప్రమాదకరంగా మారిందన్నారు. ఖాళీగా ఉన్న ప్రభుత్వ ఉద్యోగాలను రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు భర్తీ చేయాలని కోరారు. రవ్వ నరసింగరావు, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలల్లో స్వచ్ఛతా పక్వాడ్

పద్మనాభం: మండలంలోని పలు పాఠశాలల్లో శనివారం స్వచ్ఛతా పక్వాడ్ నిర్వహించారు. ఇందులో భాగంగా శుభ్రత పాటించడం, చేతులు కడుక్కోవడం, మాస్కుల వినియోగం, సామాజిక దూరంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు.

పీర్‌లెస్ కాలనీలో దోమల బెడద

తగరపువలస: జీవీఎంసీ 8వ వార్డు పీర్‌లెస్ కాలనీలో దోమల బెడద ఎక్కువగా ఉంది. దీంతో కంటిమీద కునుకులేకుండా పోతోందని స్థానికులు వాపోతున్నారు. డ్రైనేజీలు లేకపోవడంతో పారిశుధ్య పనులు సక్రమంగా జరగడం లేదని అంటున్నారు. అలాగే కాలనీ చుట్టూ పనికిరాని మొక్కలు పెరిగిపోవడంతో భయంభయంగా ఉంటుందని ఆందోళన చెందుతున్నారు. దోమల నివారణకు రసాయనాలు పిచికారీ చేయించాలని కాలనీవాసులు కోరుతున్నారు.

కొమ్మాది చెరువు ఆధునికీకరణ పనుల పరిశీలన



పనులు పరిశీలిస్తున్న జీవీఎంసీ కమిషనర్ సాయికాంత్ వర్మ, ఇతర అధికారులు

కొమ్మాది: చెరువుల ఆధునికీకరణ త్వరితగతిన చేపట్టాలని జీవీఎంసీ కమిషనర్ సీఎం సాయికాంత్ వర్మ ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. శనివారం ఆయన క్షేత్ర స్థాయి పర్యటనలో భాగంగా కొమ్మాది చెరువును పరిశీలించారు. ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం నగరంలో చెరువులను ఆధునికీకరిస్తున్నామని తెలిపారు. కొమ్మాది చెరువు చుట్టూ ప్రహరీ, పటిష్టమైన గట్టు, పచ్చదనం, లైటింగ్ ఏర్పాటు చేయాలని, కాలువల్లో పూడికలు, అడ్డంకులు తొలగించాలని అధికారులను ఆదేశించారు. రహదారివైపు ఉన్న ఫుట్‌పాత్, ఇంటర్‌లాకింగ్ సిస్టమ్ ఏర్పాటు చేసి, ప్రజలు సేద తీరేందుకు బెంచీలు ఏర్పాటు చేయాలన్నారు. చెరువును ఆనుకుని ఉన్న ప్రభుత్వ స్థలాన్ని మ్యాపింగ్ చేసి పార్కులా అభివృద్ధి చేయాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో జోనల్ కమిషనర్ కనక మహాలక్ష్మి, ఇంజినీర్లు రవి, శ్యాంసన్‌రాజు తదితరులు పాల్గొన్నారు.

నవోదయ విద్యాలయంలో వసతుల పరిశీలన



నవోదయ విద్యాలయంలో భోజనం నాణ్యతను పరిశీలిస్తున్న అప్పారావు

కొమ్మాది: స్థానిక జవహర్ నవోదయ విద్యాలయాన్ని శనివారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్మన్ కేసలి అప్పారావు సందర్శించారు. విద్యార్థులకు అందిస్తున్న భోజన సదుపాయాన్ని, వసతులను పరిశీలించి వారితో కలిసి భోజనం చేశారు. బాలలు క్రమశిక్షణతో ఉండాలని, అనుమతి లేకుండా ఇతరులను ఎట్టి పరిస్థితుల్లో విద్యాలయంలోకి రానివ్వద్దని ప్రిన్సిపల్ కె.సంజయ్‌కు సూచించారు. నిరంతరం సీసీ కెమెరాల ద్వారా పర్యవేక్షణ జరపాలని, విద్యార్థులకు చదువుతోపాటు క్రీడలు, సంగీతం, పాటలు మొదలైన వాటిలో వారు ఆసక్తి చూపేవిధంగా, వివిధ రంగాల్లో రాణించేలా తర్ఫీదునివ్వాలన్నారు. నవోదయ విద్యాలయాల్లో చదువుకున్న అనేక మంది కేంద్ర, రాష్ట్ర స్థాయిలో అధికారులుగా ఉన్నారని, వారిని ఆదర్శంగా తీసుకుని విద్యార్థులు ఉన్నత స్థానాలకు ఎదగాలన్నారు. కార్యక్రమంలో కమిషన్ సభ్యులు బొండు సీతారాములు, జిల్లా బాల సంరక్షణ అధికారి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

జనసేన జెండా దిమ్మ తొలగింపు

కొమ్మాది: జీవీఎంసీ 4వ వార్డు కాపులుప్పాడ పరిధి పాత పరదేశిపాలెంలో రోడ్డుకు ఆనుకుని అనుమతులు తీసుకోకుండా జనసేన నాయకులు ఏర్పాటు చేసిన ఆ పార్టీ జెండా దిమ్మను టౌన్‌ప్లానింగ్ సిబ్బంది శుక్రవారం రాత్రి తొలగించారు. పవన్ కల్యాణ్ పుట్టిన రోజు సందర్భంగా జెండా దిమ్మ ఆవిష్కరించాలని ఏర్పాటు చేయగా... స్థానికుల ఫిర్యాదు మేరకు టౌన్‌ప్లానింగ్ సిబ్బంది తొలగించారు. ఈ క్రమంలో ఆ పార్టీ నాయకులకు, అధికారులకు కాసేపు వాగ్వాదం జరిగింది. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు దిమ్మను తొలగిస్తున్నట్లు టౌన్‌ప్లానింగ్ సెక్రటరీ సాయి గోపాల్ చెప్పడంతో నాయకులు వెనుదిరిగారు.

వైభవంగా నిత్య కల్యాణం

సింహాచలం: శ్రీ వరాహ లక్ష్మీనృసింహస్వామికి శనివారం నిత్య కల్యాణం వైభవంగా జరిగింది. ఆలయ కల్యాణ మండపంలోని వేదికపై స్వామివారి ఉత్సవ మూర్తులు గోవిందరాజస్వామి,శ్రీదేవి,భూదేవిలను అధిష్టంపజేశారు. విష్వక్సేనపూజ, పుణ్యాహవచనం, సంకల్పం, కంకణధారణ, జీలకర్రబెల్లం, మాంగల్యధారణ,తలంబ్రాలు ఘట్టాలతో కల్యాణం నిర్వహించారు. ఉభయదాతలకు స్వామివారి అక్షింతలు, శేషవస్త్రాలు అందజేశారు. అర్చకులు శ్రావణ్ తదితరులు ఈకార్యక్రమాన్ని నిర్వహించారు.

అన్నప్రసాద పథకానికి రూ.లక్ష విరాళం



దాతకు బాండ్ అందజేస్తున్న సూపరింటెండెంట్ నరసింగరావు

సింహాచలం: శ్రీ వరాహ లక్ష్మీనృసింహస్వామి శాశ్వత అన్నప్రసాద పథకానికి హైదరాబాద్‌కు చెందిన వెంకట నరసింహారావు శనివారం లక్ష 116 రూపాయిల విరాళం అందజేశారు. దాత దాతకు దేవస్థానం తరపున అన్నప్రసాద విభాగం సూపరింటెండెంట్ పాలూరి నరసింగరావు బాండ్ అందజేసి స్వామి దర్శనం కల్పించారు.